batukammanews.com
TEL/2019/78873

# బతుకమ్మ

తాజా వార్తల సద్దిమూట

26 సెప్టెంబర్ 2026
శనివారం

## ట్రాఫిక్ నియంత్రణ... అత్యవసర వైద్యం

'తెలంగాణ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్,
రోడ్ అండ్ రైల్ సేఫ్టీ బ్యూరో ' ఏర్పాటు
ట్రాఫిక్ సమస్యతో పాటు ప్రమాదాలకు చెక్ పెట్టేందుకు
ప్రభుత్వం కీలక నిర్ణయం

2 లో



# టౌన్ ప్లానింగా మజాకా..!

అనుమతి లేని నిర్మాణం కుల్చివేయాలని
కోర్టు అదేశాలు ఉన్న పట్టించుకోరు

పిట్ట గోడ కులిందని పిర్యాదు ...
అనుమతులున్న భవన నిర్మాణం పనులు అపాలని అదేశాలు

ఆక్రమ నిర్మాణాలు అంటే
కాసుల వర్షమే




2 లో

డిస్ట్రిక్ట్ టౌన్ అండ్ కంట్రీ విభాగం అనుమతులు తీసుకుని ఇండ్లను, వాణిజ్య సముదాయాలను, వెంచర్ లను ఎర్పాటు చేసిన టౌన్ ప్లానింగ్ వారికి ముట్టాలిసిన అమ్యామ్యాలు ముట్టాల్సిందే అనే ఆరోపణలు ముటాగట్టుకుంటుంది. లేకపోతే తమ వద్ద పనిచేసే అసిస్టెంట్ లను పురమాయించి పిర్యాదులు ఉన్నాయని పనులు అపాలని హుకుం జారీ చేస్తున్నారు అనే విమర్శలు ఉన్నాయి. నగర పాలక సంస్థ పరిథిలో నిర్మాణాలకు అనుమతులు ఇవ్వాల్సిన టాస్క్ పోర్స్ లో ఉన్న రెవిన్యూ, ఫైర్, నీటి పారుధల శాఖాధికారులు ఓకే చెప్పిన టౌన్ ప్లానింగ్ వారు మాత్రం ముక్కు పిండి అమ్యామ్యాలు వసూలు చేస్తున్నారటా. అవినీతి నిరోధక శాఖ ఎంత నిఘా పెట్టిన నిజామాబాద్ నగర పాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగం వసూళ్ల దందా అగడం లేదు అనే టాక్ నడుస్తుంది. టౌన్ ప్లానింగ్ వారికి కార్పొరేటర్లు కలిసి సాధరణ, సామన్య ప్రజల నుంచి బలవంతంగా డబ్బులు గుంజుతున్నారు అని గుస గుసలు వినిపిస్తున్నాయి. నగరంలో నిర్మాణాలకు భవన, స్థల యజమానులుక నగర పాలక సంస్థ అనుమతులు తీసుకుని పనులు ప్రారంభించే వరకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు..పిల్లర్లు కోసం పునాధులు తీసింది మొదలు..

– నిజామాబాద్, బతుకమ్మ

## డీజేలకు చెక్....

డప్పుల దరువు... బాజా భజంత్రిలు
ప్రశాంతంగా కామారెడ్డి గణేష్ నిమజ్జనం



2 లో

కామారెడ్డి జిల్లా కేంద్రం లో గణేష్ నిమజ్జన శోభాయాత్ర భక్తిశ్రద్ధలు, డప్పుల దరువులు, డోలు బ్యాండ్లు, సంప్రదాయ నృత్యాల నడుమ అంగరంగ వైభవంగా కొనసాగుతోంది. డీజేల శబ్దాలకు శబ్ద కాలుష్యం తో పాటు, ప్రాణాలు పోతుండటంతో వాటిని నిమజ్జన శోభయాత్ర లో నిషేధం విధించారు. కామారెడ్డి పట్టణంలో బుధవారం రాత్రి ప్రారంభమైన గణేష్ శోభ యాత్ర సాంప్రదాయబద్ధంగా డప్పు చప్పుళ్లు, డోలు బాజాలతో నిర్వహించడం విశేషం. సంప్రదాయ నృత్యాలు, బాజా భజంత్రీలతో శోభాయాత్రకు సరికొత్త కళ వచ్చింది. కేరళ బజాల వినియోగం కనిపించడంతో ప్రజల నుంచి హర్షాతిరేకాలు వ్యక్తమాయ్యాయి.

– కామారెడ్డి, బతుకమ్మ

## ఛీఫ్ ఎలక్షన్ కమీషన్‌ను అభిశంసించి తిరాల్సిందే

పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

2 లో



నిజామాబాద్, బతుకమ్మ: భారతీయ ఎన్నికల సంఘం చీఫ్ జ్ఞాన్ కుమార్ బిజేపి తోత్తుగా పనిచేస్తున్నారని, ఎలక్షన్ కమీషనర్ల అభిప్రాయాలను పట్టించుకోని అతడిని చట్ట సభల్లో అభిశంసించి తిరాల్సిందే అని పీసీసీ చీఫ్ బోమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. శుక్రవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో విలేఖరులతో పీసీసీ చీఫ్ మాట్లాడుతూ దేశంలో అర్హులైన ఓటర్లు పది సార్లు ఓట్లు వేసిన వారికి కుడా ఎస్ఐఆర్ నోటిసులు ఇవ్వడం ఎమిటన్నారు.

బాలాపూర్ లడ్డు

## @ 39 లక్షలు



2 లో

రికార్డు సృష్టించిన బాలపూర్ లడ్డూ. ఈసారి రూ.39 లక్షలకు సామ ప్రణీత్ రెడ్డి దక్కించుకున్నారు గత ఏడాది లడ్డు రూ. 35 లక్షలు పలికింది.

– వెబ్ డెస్క్, బతుకమ్మ

## గణేష్ శోభాయాత్ర ప్రారంభం

జండా ఉపేందుకు
పోటాపోటీ
తోపులాట నడుమనే
ప్రారంభం



3 లో

ఆర్యధాన్ మహమ్మద్ కేరళ కాంగ్రెస్‌కు

## మహావృక్షం లాంటి వారు

ఆర్యాధాన్ మహమ్మద్ అవార్డును స్వీకరించిన సీఎం రేవంత్ రెడ్డి

2 లో

# టౌన్ ప్లానింగా మజాకా ..!

ఇసుక , కంకర మెటీరియల్ పడిందంటే చాలు గద్దల్లా వాలిపోతున్నారు అనే విషయం బల్దియాలో కోడై కూస్తోంది. డివిజన్ లలో పనిచేసే వారికి కార్పొరేటర్లు సమాచారం ఇవ్వడంతో సూర్యోధయంకు ముందే పనులను నిలుపుధల చేయాలని అదేశాలు వస్తున్నాయి. ఇక పక్కింటి వారితో పడకపోయిన, అసలు పంచాయతీ లేకపోయిన లిఖిత పూర్వకంగా పిర్యాదు లేకపోయిన పనులను అపేయాలని అధికారులను కలువాలని అదేశాలు వచ్చేస్తున్నాయి. నగర పాలక సంస్థలో ఎప్పుడు ఎసిబి దాడులు జరిగినా అన్ని వెళ్లు టౌన్ ప్లానింగ్ వైపు చూపుతున్న చాక చాక్యంగా తప్పించుకుంటున్నారనే వాదనలు లేక పోలేదు...నిజామాబాద్ నగర నడిబోడ్డున ఒక వాణిజ్య సముధాయం నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. కోట్ల రూపాయల వ్యయంతో జరిగే అ స్థలంలో కాంప్లెక్స్ నిర్మాణంకు గతంలో దరాఖాస్తు పెట్టుకోగా అనుమతులు వచ్చిన కాలపరిమితి ముగిసింది. కాని సంబంధిత యజమానులు తమకు గల ఫరపతి హోదాతో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణం చెపట్టినట్లు తెలిసింది. కోందరు ఈ విషయంపై పిర్యాదు చేయడంతో కుల్చివేస్తామని నగర పాలకసంస్థ నోటీసులు జారీ చేసింది. దానితో నిర్మాణం చేస్తున్న వారు కోర్టును అశ్రయించారు. న్యాయ స్థానం బల్దియాకు అనుకులంగా తీర్పు వెలువరించింది. జూన్ మాసంలోనే కుల్చివేయాలని అత్యున్నత న్యాయస్థానం తీర్పు ఇచ్చిన దానిని అమలు చేసేవారు కరువయ్యారు. వారికి చట్టంలో ఉన్న లోసుగులతో కోర్టు నుంచి ఉప శమన చర్యలకు కుడా ఇతోదికంగా సమాచారం ఇచ్చారని, అ అనుమతులు లేని వాణిజ్య సముధాయం దసరాకు ఓపేన్ చేసేందుకు శర వేగంగా పనులు జరుగుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు అటు వైపు కన్నెత్తి చూడలేని పని తీరు చూస్తుంటే కాసుల వేటలో ఎద్దైనా సాధ్యమనే మాటాలు వినిపిస్తున్నాయి.నిజామాబాద్ దక్షిణ మండలంలో ఒక కాలనిలో ఓ వాణిజ్యనిర్మాణం కోసం భారీగా తవ్వకాలు చేయడంతో పోరుగింటి కాంపౌండ్ కులిపోయింది. ఇటివల హైదరబాద్ లో జరిగిన ఘటనలను పరిగణలోకి తీసుకుని భాధిత కుటుంబానికి కాలని వాసులు తోడై అధికార యంత్రంగాలకు పిర్యాదు చేశారు. ఎం జరిగిందో తెలియదు కాని అక్కడ పనులు అగలేదు.. కమర్షియల్ నిర్మాణం పనులు మాత్రం జోరుగా సాగుతుంది.నిజామాబాద్ నార్త్ మండలంలో ప్రధాన రహదారిపై ఓక వ్యక్తి కమర్షియల్ విత్ హౌస్ హోల్ నిర్మాణ పనులు చెపట్టారు. అందుకు గాను మున్సీపల్ కార్పోరేషన్ లో దరాఖాస్తు చేసుకుంటే చెప్పులరిగేలా తిరిగినా గాని అనుమతులు లభించలేదు. అనుమతులు వచ్చాయని పనులు ప్రారంభించేందుకు పునాదులు తీస్తుండగా పక్కన ఉన్న కమర్సీయల్ బిల్డింగ్ కంపౌండ్ కులిపోయింది. దాని విషయంలో ఇరుగు పోరుగు మద్య మాటాలు నడిచాయి. చివరకు కంపౌండ్ నిర్మాణం చేసివ్వాలని నోటి మాటామీదనే పనులు తిరిగి ప్రారంభమయ్యాయి. అంతే వెంటనే కార్పొరేటర్ రంగం లోకి దిగి తనకు లకారాలు చదివించాల్సిందే అని హుకు జారీ చేశారు. కాని అన్నిరకాల పన్నులు చెల్లించి, అనుమతులు తీసుకుని నిర్మాణాలు చేస్తుంటే ఎందుకు డబ్బులు ఇవ్వాలని యజమాని పట్టించుకోలేదు. దానితో తెల్లవారే సరికి టౌన్ ప్లానింగ్ వారు రంగంలోకి దిగారు. నిర్మాణ పనులు అపాలని అసిస్టెంట్ ద్వార ఒత్తిడి తెస్తున్నారట. తాను ఎలాంటి కబ్జాలకు పాల్పలేదు.. అనుమతి కి మించి నిర్మాణం చేయడం లేదు ఎలా పనులు నిలుపుధల చేయాలో నోటిసులు ఇవ్వాలని కోరడంతో వారు ముఖం చాటేసినట్లు సమాచారం.

# ట్రాఫిక్ నియంత్రణ... అత్యవసర వైద్యం

హైదరబాద్, బతుకమ్మ:రాష్ట్రంలో నిత్యం ఎదురవుతున్న ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. ట్రాఫిక్ నిర్వహణ అంటే కేవలం చలానాలు విధించడం, వసూలు చేయడమే కాకుండా, శాస్త్రీయ పద్ధతుల్లో ట్రాఫిక్‌ను నియంత్రించడం, అత్యవసర వైద్య సాయం అందించడమే లక్ష్యంగా 'తెలంగాణ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, రోడ్ అండ్ రైల్ సేఫ్టీ బ్యూరో' (టీజీ-టీఎంఏఆర్ఎస్)ను ఏర్పాటు చేశారు. 'రాష్ట్ర రోడ్డు భద్రతా మండలి' పరిధిలో ఈ కొత్త వ్యవస్థ ముఖ్యమంత్రి పరిధిలో పనిచేస్తుంది. ఆ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు (జీవో 135) జారీచేసింది. ఈ ప్రత్యేక విభాగం అదనపు డీజీపీ లేదా ఐజీపీ స్థాయి అధికారి నేతృత్వంలో హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తుంది. రాష్ట్రంలోని 32 వేల కిలోమీటర్లకు పైగా ఉన్న రహదారులు, 1.8 కోట్లకు పైగా ఉన్న వాహనాల రాకపోకలను ఈ బ్యూరో పర్యవేక్షిస్తుంది. రోడ్డు రవాణాతో పాటు మెట్రో, రైల్వే భద్రతను కూడా ఈ విభాగానికే అప్పగించారు.బాధితుల ప్రాణాలు కాపాడేందుకు ప్రతీ పోలీస్ స్టేషన్‌లో 24 గంటలూ అందుబాటులో ఉండేలా ఒక 'రోడ్ యాక్సిడెంట్ రెస్పాన్స్ ఆఫీసర్'ను నియమిస్తారు. ప్రమాదం జరిగిన వెంటనే క్షతగాత్రులను 'గోల్డెన్ అవర్'లో ఆసుపత్రికి తరలించడం వీరి బాధ్యత. అలాగే ఔటర్ రింగ్ రోడ్డు , 50 కిలోమీటర్ల కంటే ఎక్కువ ఉన్న హైవేలపై స్పీడ్ డిటెక్టర్లు, అత్యాధునిక కెమెరాలతో కూడిన 'హైవే పెట్రోలింగ్ యూనిట్లు' ఏర్పాటు చేసి నిరంతరం పహారా కాస్తారు. ఈ వ్యవస్థ నిర్వహణ కోసం ప్రత్యేకంగా 'ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ ఫండ్'ను ఏర్పాటు చేశారు. పోలీసులకు వచ్చే ట్రాఫిక్ జరిమానాల్లో 40% మొత్తాన్ని నేరుగా ఈ నిధికే మళ్లిస్తారు. ఈ నిధులను సిబ్బంది శిక్షణ, అధునాతన సాంకేతికత, పెట్రోలింగ్ వాహనాలు రహదారుల అత్యవసర మరమ్మతుల కోసం ఉపయోగిస్తారు.

# డీజేలకు చెక్..



మహిళలు, పిల్లలు, వృద్ధులు కుటుంబ సమేతంగా ప్రజలు పెద్ద ఎత్తున శోభాయాత్రను తిలకించేందుకు రోడ్డుపైకి వచ్చారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతావరణంలో నిమజ్జన వేడుకలను వీక్షించే అవకాశం లభించిందని పలువురు పట్టణవాసులు ఆనందం వ్యక్తం చేస్తూ పోలీసు యంత్రాంగాన్ని అభినందించారు. క్షేత్రస్థాయిలో ఎస్పీ రాజేష్ చంద్ర పర్యవేక్షణ భద్రత నిమజ్జన కార్యక్రమాన్ని స్వయంగా పర్యవేక్షించారు. డ్రోన్ కెమెరాలు, సీసీ కెమెరాల ద్వారా భద్రతా ఏర్పాట్లను నిరంతరం పరిశీలిస్తూ, కాలినడకన నిమజ్జన రూట్‌లో పర్యటించారు. భక్తులకు, మండపాల నిర్వాహకులకు, పోలీసు సిబ్బందికి ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. "ప్రజల భద్రత, ప్రశాంతతను దృష్టిలో ఉంచుకుని అందరూ సహకరించడం అభినందనీయం. శోభాయాత్రను తిలకించేందుకు వచ్చిన ప్రజలు రోడ్లపై గుమిగూడకుండా తగిన జాగ్రత్తలు పాటించాలి" అని సూచించారు. గణేష్ నిమజ్జనం జరిగే చెరువుల వద్ద భద్రత ఏర్పాట్లు చేసారు. భారీ విగ్రహాలు గోదావరి కి తరలించారు.

# బాలాపూర్ లడ్డు ఏ 39 లక్షలు

బాలాపూర్ లడ్డుకోసం ఎనిమిది మంది పోటీ పడ్డారు. భాగ్యనగరంలో ఎంతో ప్రత్యేకత ఉన్న బాలాపూర్ వినాయకుడి లడ్డూను రూ.39 లక్షలకు సామా ప్రణీత్ రెడ్డి దక్కించుకున్నారు. గతేడాది బాలాపూర్ గణేశుడి లడ్డూ ధర రూ.35 లక్షలు పలుకగా.. ఈ సారి రూ.4 లక్షలు ఎక్కువ వేలం నమోదు అయ్యింది. అర్బన్ గ్రూప్‌కు చెందిన ప్రణీత్ రెడ్డి లడ్డూను వేలం పాటలో దక్కించుకున్నారు. ఆయనతో పాటు వేలం పాటలో మర్రి రవికిరణ్ రెడ్డి(చంపాపేట్), కేవీఏ ఫ్లవర్ మర్చంట్- కందాడ శాలిని వీరేందర్ రెడ్డి (చంపాపేట్), కంచర్ల శివ రెడ్డి(హస్తినాపురం), ది సుషీ కో సామ దయానంద్ రెడ్డి ఒ సామ వరణంద్ రెడ్డి(లండన్), జీఎన్ఆర్ డెవలపర్స్ - గడ్డం నవీన్ రెడ్డి(హస్తినాపురం), పీఎస్‌కే గ్రూప్ (శ్రీకాంత్), ఇబ్రాం ప్రత్యూష్ (బాలాపూర్) పాల్గొన్నారు. 21 కిలోల బాలాపూర్ గణేశుడి లడ్డూ కోసం 9 మంది దరఖాస్తు చేసుకోగా.. అందులో ఐదు కంపెనీలు ఉండటం విశేషం. కేవలం లడ్డూ కోసమే ఎన్ఆర్ఐలు బాలాపూర్‌కు తరలివచ్చారు.

# చీఫ్ ఎలక్షన్ కమీషన్‌ను అభిశంసించి తిరాల్సిందే

అర్హులైన ఓటర్ల ఓట్లను తోలిగించే విధంగా విది విధానాలను రూపోందించడంలో 15 సార్లకు ఎక్కువగా తోటి కమీషనర్ లు వ్యతిరేఖించిన వాటిని అమలు చేయడం దారుణం అన్నారు. దేశంలో ఓక అత్యున్నత స్వతంత్ర సంస్థ అధిపతి అధికార బిజేపికి అనుకులంగా వ్యవహరించడం సరికాదన్నారు. కాంగ్రెస్ అగ్ర నేతలు రాహుల్ గాంధి , ప్రియాంక గాంధిలు అన్నట్లుగా ఎలక్షన్ కమీషన్ చీఫ్ ను పదవి నుంచి తప్పించి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఎఐసీసీ అదేశాల మేరకు సోమవారం హైదరబాద్ లో, జిల్లా కేంద్రాలలో కాంగ్రెస్ పార్టి అధ్వర్యంలో నిరసనలను చెపట్టాలని పిలుపు నిచ్చారు.

**ఎమ్మెల్యే దానం నాగేంధర్ అనర్హత పై సూప్రీం తీర్పును గౌరవిస్తున్నాం...**

ఖైరాతబాద్ ఎమ్మెల్యే ధానం నాగేంధర్ అనర్హత కేసులో సూప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును గౌరవిస్తామనీ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఖైరతబాద్ ఉప ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్ధి విషయంలో పార్టి నిర్ణయిస్తుందని అన్నారు. రాష్టంలో పార్టి మారిన మిగిలిన ఎనిమిది మంది ఎమ్మెల్యేలకు దానం నాగేంధర్ అనర్హత కేసు కంటే బిన్నమైనవి అన్నారు.

# ఆర్యధాన్ మహమ్మద్ కేరళ కాంగ్రెస్‌కు మహావృక్షం లాంటి వారు





హైదరాబాద్, బతుకమ్మ :ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మక 'ఆర్యదాన్ ముహమ్మద్-2026' అవార్డును స్వీకరించారు. కేరళం రాష్ట్రంలోని నిలంబూర్‌లో ఆర్యదాన్ ముహమ్మద్ ఫౌండేషన్ ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో ఎంపీ, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ కేసీ వేణుగోపాల్ చేతుల మీదుగా ముఖ్యమంత్రి ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి మాట్లాడుతూ, ఆర్యదాన్ ముహమ్మద్ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ప్రతిష్టాత్మక అవార్డును అందుకోవడం ఎంతో గౌరవంగా భావిస్తున్నానని అన్నారు. ఎంపిక చేసిన జ్యూరీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక అవార్డుకు కేరళ వెలుపల నుంచి ఎంపికైన తొలి వ్యక్తిని కావడం మరింత గౌరవంగా భావిస్తున్నానని పేర్కొన్నారు."నేను కేరళం వచ్చిన ప్రతిసారీ ఎంతో ఆత్మీయ స్వాగతం లభించింది. రాహుల్ గాంధీ నాయకత్వంలో సాగిన భారత్ జోడో యాత్ర కోసం ఇక్కడికి వచ్చాను. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కూడా ఇక్కడికి వచ్చాను. కేరళం నాకు ఎంతో ఆత్మీయమైనది. కేరళం ప్రజలు లౌకికవాదానికి కట్టుబడి ఉన్నందుకు కృతజ్ఞతలు" అని పేర్కొన్నారు. "ఆర్యదాన్ ముహమ్మద్ ఒక గొప్ప రాజకీయ నాయకుడు. ఎనిమిదిసార్లు ఎమ్మెల్యేగా ప్రజలకు సేవలందించారు. పలువురు ముఖ్యమంత్రుల వద్ద నాలుగుసార్లు మంత్రిగా పనిచేశారు. కేరళం రాజకీయాల్లో ఆయన ఒక చాణక్యుడిలా ఉండేవారు" అని అన్నారు. ఆర్యదాన్ ముహమ్మద్ నిలంబూర్ లోనూ, కేరళంలోనూ కాంగ్రెస్ పార్టీకి ఒక మహావృ క్షంలా ఉండేవారని గుర్తుచేశారు. ఆయన తన జీవిత మంతా స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, లౌకికవాదం, రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాడారని చెప్పారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం ఆర్యదాన్ స్ఫూర్తితో మనమంతా కలిసికట్టుగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్యదాన్ ముహమ్మద్ ఫౌండేషన్ చైర్మన్ ఆర్యదాన్ షౌకత్ , కేరళం మంత్రులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# భారీ గణేష్ విగ్రహాల నిమజ్జనం సందర్భంగా అప్రమత్తంగా ఉండాలి

**ఊమ్మెడ బ్రిడ్జి వద్ద బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్**





నిజామాబాద్ క్రైం, బతుకమ్మ : గణేష్ నిమజ్జనం సందర్భంగా నందిపేట్ మండలం ఊమ్మెడ బ్రిడ్జి వద్ద పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన బందోబస్తు ఏర్పాట్లను సీపీ సాయి చైతన్య పర్యవేక్షించారు. ఈ సందర్భంగా గోదావరి నదిలో గణేష్ విగ్రహాల నిమజ్జనం కోసం ఏర్పాటు చేసిన భద్రతా చర్యలను పరిశీలించారు. ముఖ్యంగా భారీ గణేష్ విగ్రహాలను గోదావరి నీటిలో నిమజ్జనం చేసే సమయంలో నిర్వాహకులు , భక్తులు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సీపీ సూచించారు. భారీ విగ్రహాల నిమజ్జనం సమయంలో ఎవరూ ప్రమాదకరంగా నీటిలోకి వెళ్లకుండా చూడాలని , పోలీస్ సిబ్బంది సూచనలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. నిమజ్జన ప్రాంతంలో భక్తుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ అధికారులు , సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అదేవిధంగా నిమజ్జనానికి వచ్చే వాహనాల రాకపోకలు , ట్రాఫిక్ నియంత్రణ , పార్కింగ్, ప్రజల భద్రతకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించి , ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సమన్వయంతో విధులు నిర్వహించాలని పోలీస్ అధికారులకు సూచించారు. గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా పోలీస్ శాఖకు ప్రజలు, గణేష్ మండపాల నిర్వాహకులు సహకరించాలని సీపీ కోరారు.ఈ సందర్భంలో భారీ వినాయకుల నిమజ్జనం కోసం భారీ క్రేన్లను ఏర్పాటు చేశారు. సీపీ వెంట అదనపు డీసీపీ (అడ్మిన్) ఎన్. శుభం ప్రకాష్ , సిటిసి ఎసిపి రాజశేఖర్ , ఆర్మూర్ రూరల్ సీఐ జాన్ రెడ్డి , నందిపేట్ ఎస్సై వినయ్ పాల్గొన్నారు.

# బాన్సువాడలో గణేష్ నిమజ్జనానికి కట్టుదిట్టమైన పోలీస్ భద్రత

**జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర పర్యవేక్షణలో భారీ బందోబస్తు.**




బాన్సువాడ బతుకమ్మ : గణేష్ నిమజ్జన ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించేందుకు బాన్సువాడ పట్టణంలో పోలీస్ శాఖ కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది. నిమజ్జన ఊరేగింపును జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.నిమజ్జన కార్యక్రమాల నేపథ్యంలో పట్టణ వ్యాప్తంగా 200 మంది పోలీస్ సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. భద్రతను మరింత పటిష్టం చేసేందుకు 28 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు, డ్రోన్ కెమెరాల ద్వారా నిరంతరం పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు.రాజీవ్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌లో ఎల్ఈడీ స్క్రీన్‌ల ద్వారా పట్టణంలోని పరిస్థితులను ఎస్పీ రాజేష్ చంద్ర స్వయంగా సమీక్షించారు. నిమజ్జన మార్గాలు, ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాల్లో పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండేలా చర్యలు చేపట్టారు.నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అన్ని శాఖల సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టామని ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. రెండు రోజుల పాటు జరిగే గణేష్ నిమజ్జన కార్యక్రమాలను ప్రజలు సంతోషంగా, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# గణేష్ శోభాయాత్ర ప్రారంభం









### జండా ఉపేందుకు పోటాపోటీ
### తోపులాట నడుమనే ప్రారంభం

నిజామాబాద్, బతుకమ్మ: వందేళ్ల చరిత్ర కలిగిన నిజామాబాద్ సార్వజనిక్గణేష్ మండలి శోభాయాత్ర శుక్రవారం మధ్యాహ్నం అట్టహాసంగా ప్రారంభమైంది. నిజామాబాద్నగరంలోని పెగడాల దుబ్బ లో ప్రతిష్టించిన గణపతి నవరాత్రులు పూర్తి చేసుకున్న తర్వాతసంప్రదాయ బద్ధంగా కర్షకులే హలదారులై, ఎడ్ల జత నిర్వహించే శోభాయాత్ర( వాహనం) తోపులాట మధ్య ప్రారంభమైంది. గణేష్ నిమజ్జనం సార్వజనిక్ గణేష్ మండలి ఉత్సవ కమిటీ తో కలిసి ప్రజా ప్రతినిధులుప్రారంభించాల్సి ఉంది జండా ఊపి ప్రారంభించేందుకు పోటా పోటీ నెలకొంది. వినాయక పూజసందర్భంగా నిర్వహించే చివరి ఘట్టం శోభాయాత్రలో అధిపత్యం కోసం పోటీ పడ్డారు. అధికారికంగా ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రారంభించాల్సిన శోభాయాత్ర జండా కోసం రెండు పార్టీనాయకుల మధ్య తోపులాట జరిగింది. నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ,నగర మేయర్ ఉమారాణి, ఎమ్మెల్సీ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ లు జండా ఊపడంతోప్రారంభమైంది. ముందుగా భాలగంగాధర్ తిలక్ విగ్రహానికి నిర్వహకులు పూలమాలలు వేసివినాయక చవితి ఉత్సవాల రుపకర్తను గుర్తు చేసుకున్నారు...సాంప్రదాయ బద్ధంగా... ఎడ్ల జతలతోశోభాయాత్ర ఇందూర్ నగరంలో సాగే గణేష్ నిమజ్జన శోభయాత్రసంప్రదాయాలు కొనసాగిస్తూ నగరంలోని పురవీధుల గుండా సాగి చివరకు గణపతి భావివద్ద సార్వజనిక్ గణేష్ మండలి గణేష్ ప్రతిమను నిమజ్జనంతో ఈ వేడుకలు ముగియనున్నాయి. ఈ వేడుకల్లో ఆర్ఎస్ఎస్ వారు పద సంచలనం, కోలాటం తో భక్తి శ్రద్ధలతో సాగుతోంది. అర్ధరాత్రి వరకు జరిగే శోభాయాత్రలో 5 అడుగుల గణేష్ ల ప్రతిమలను బావిలో నిమజ్జనంఅనుమతించారు. నగరంలోని గోల్ హనుమాన్ వద్ద ఇందూర్ సంస్కార భారతి వారు నిమజ్జన ప్రతిమలకు స్వాగతం పలుకుతున్నారు. నగరంలో నిమజ్జనం సందర్భంగా పోలీసు శాఖ భారీ బందోబస్తు చేపట్టింది. నగరంలోని గాంధీచౌక్ లో ఇతర స్వచ్ఛంధ సంస్థల ఆధ్వర్యంలోప్రసాధం, పండ్లు, నీళ్లు పంపిణి చెపట్టారు.



## బాన్సువాడలో ప్రశాంతంగా కొనసాగుతున్న గణేష్ నిమజ్జనాలు

### ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న అధికారులు





బాన్సువాడ బతుకమ్మ : బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలోని కల్కి చెరువు వద్ద గణేష్ విగ్రహాల నిమజ్జన కార్యక్రమం కొనసాగుతోంది. 11వ రోజు సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి భక్తులు గణేష్ విగ్రహాలను నిమజ్జనం చేస్తున్నారు. నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, సజావుగా జరిగేలా అన్ని సంబంధిత శాఖల అధికారులు ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలు, భద్రతా చర్యలు చేపట్టారు. నిమజ్జన ప్రదేశంలో పోలీసులు, మున్సిపల్ సిబ్బంది, ఇతర శాఖల అధికారులు విధులు నిర్వహిస్తున్నారు. భక్తులు నిబంధనలు పాటిస్తూ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

## తప్పుడు ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

### జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావుకు మద్దతుగా నాయకులు, భక్తుల ఆగ్రహం





జుక్కల్, బతుకమ్మ : జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు శాంతి మున్నూరు కాపు సంఘం గణేష్ మండలి వారి ఆహ్వానం మేరకు గణపతి పూజకు హాజరై, సంప్రదాయబద్ధంగా చెప్పులు లేకుండా స్వామివారికి పూజ నిర్వహించిన అనంతరం, అభిమానులు, సామాన్య కార్యకర్తలు, భక్తులతో కలిసి దిగిన ఒక గ్రూప్ ఫోటోను అడ్డం పెట్టుకుని ఎమ్మెల్యేకు హిందూ భక్తిపై అభిమానం లేదంటూ కొందరు చేస్తున్న దుష్ప్రచారాన్ని మండలి నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు, భక్తులు తీవ్రంగా ఖండించారు. ఎమ్మెల్యే మండపానికి విచ్చేసిన సమయంలో పూర్తి భక్తిశ్రద్ధలతో, సంప్రదాయం ప్రకారం చెప్పులు విడిచి, పూజారి సమక్షంలో కొబ్బరికాయ కొట్టి గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. దీనికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు స్పష్టంగా ఉన్నాయి. అయితే పూజ అనంతరం మండపానికి కొద్ది దూరంలో భక్తుల కోరిక మేరకు దిగిన గ్రూప్ ఫోటోలో నేలపై కనిపిస్తున్న చెప్పులను సర్కిల్ చేసి, ఎమ్మెల్యే చెప్పులతో మండపంలోకి వెళ్లారంటూ వక్రీకరించి సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేయడం దుర్మార్గమని వారు మండిపడ్డారు. "ఒక క్షణాన్ని వక్రీకరించి అబద్ధాన్ని ప్రచారం చేయవచ్చు, కానీ దేవుని ముందు, ప్రజల ముందు నిజాన్ని దాచలేరు. అక్కడ వందలాది మంది భక్తులు ప్రత్యక్ష సాక్షులుగా ఉన్నారు. వారిని అడిగితే నిజం తెలుస్తుంది" అని గణేష్ మండలి నిర్వాహకులు స్పష్టం చేశారు. రాజకీయంగా ఎదుర్కోలేక, అభివృద్ధిపై మాట్లాడలేక కొందరు ప్రతిపక్ష నాయకులు ఫోటోలను వక్రీకరించి, వ్యక్తిగత విమర్శలకు దిగడం వారి రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమని ఎమ్మెల్యే అభిమానులు పేర్కొన్నారు. జుక్కల్ ప్రజలకు కావాల్సింది ఫోటోలపై రాజకీయం కాదు, అభివృద్ధిపై చర్చ. తప్పుడు ప్రచారాలతో ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీయలేరని, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని వారు హెచ్చరించారు. ఎమ్మెల్యే భక్తిభావనకు, ఆధ్యాత్మిక శ్రద్ధకు ఆ విఘ్నేశ్వరుడే సాక్ష్యమని భక్తులు తెలిపారు.

## ఐదుగురిపై కేసు నమోదు

లింగంపేట్ బతుకమ్మ:లింగంపేట్ మండల కేంద్రానికి చెందిన ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై దీపక్ కుమార్ తెలిపారు గురువారం సాయంత్రం లింగంపేట్లో వినాయక నిమజ్జనం సందర్భంగా విధులు నిర్వహిస్తున్న పోలీసుల విధులకు ఆటంకపరిచి వారి మీదికి దాడికి యత్నించిన ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. లింగంపేటకు చెందిన దురశెట్టి ఉమేష్, పెద్దపులి నరేష్, పెద్దపులి నవీన్, శెట్టిపల్లి శివసాయి, పంబల వినోద్లపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వివరించారు.

### రైతులు వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోగలరు



మోర్తాడ్ బతుకమ్మ: మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న వరి కొనుగోలు కేంద్రాలను రైతుల సద్వినియోగం చేసుకోవాలని డి ఆర్ డి ఏ డిపిఎం మోహన్ అన్నారు. మోర్తాడ్ మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో శుక్రవారం మార్కెటింగ్ డిపిఎం ఆధ్వర్యంలో వరి కొనుగోలు నిర్వహించే సబ్ కమిటీ సభ్యులకు, ట్యాబ్ ఎంట్రీ ఆపరేటర్లకు, బుక్ కీపర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రభుత్వ సూచించిన వరి సన్నరకం ధాన్యంకు రూ. 500 బోనాల ఇవ్వడం జరుగుతుందని దీనికి ధర 2461 గ్రేడ్ కు ఉంటుందని పేర్కొన్నారు. కామన్ రేటు రూ.2441 ఇవ్వడం జరుగుతుందని సెంటర్లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని తెలియజేశారు. వరి కొనుగోలు కేంద్రాలను అక్టోంబర్ ఒకటవ తేదీన ప్రారంభించుటకు నిర్ణయించినాము అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మోర్తాడ్ ఏపిఎం గంగాధర్, సీసీల జిల్లా అధ్యక్షుడు తడకల శ్రీనివాస్, సీసీలు మహేందర్, గాజుల శ్రీనివాస్, సంతోష్, సిఆర్పిలు సునీత, జి సునీత, వివోఏలు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## తాళ్లరాంపూర్ గ్రామాభివృద్ధి కమిటీ పెద్దలపై చట్టపర చర్యలు తీసుకోవాలి

సిపిఎం డిమాండ్.



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : తాళ్లరాంపూర్ గ్రామానికి చెందిన గీత వ-త్తి చేస్తున్న కుటుంబాలను సాంఘిక బహిష్కరణ చేసిన వీడీసీపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి రమేష్ బాబు డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఎం పార్టీ కార్యాలయంలో తాళ్ళరాంపూర్ లో సాంఘిక బహిష్కరణకు గురైన వారు జిల్లా కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయానికి వచ్చి పార్టీ జిల్లా కార్యదర్శి రమేష్ బాబుతో వివరించారు. వారికి సిపిఎం పార్టీ అండగా ఉంటుందని జిల్లా కార్యదర్శి రమేష్ బాబు భరోసా కల్పిస్తూ జిల్లా పోలీసు యంత్రాంగం జిల్లా కలెక్టర్ గత సంవత్సర కాలంగా గ్రామ అభివృద్ధి కమిటీ పైన చట్టపరమైన చర్యలు తీసుకోకపోవడంతోనే మరొకసారి వారు తమ దాష్టికాలను ప్రదర్శిస్తున్నారని అన్నారు. ఇది ఏ మాత్రం సభ్య సమాజం హర్షించే పరిణామం కాదని ఇప్పటికైనా వెంటనే పోలీస్ యంత్రాంగం జిల్లా అధికారులు సాంఘిక బహిష్కరణకు పాల్పడ్డ వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబాలను ఆదుకోవాలని వారికి అండగా మన ధైర్యాన్ని కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామాల్లో గ్రామాభివృద్ధి కమిటీల అరాచకాలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయని వాటిని అరికట్టడంలో జిల్లా అధికారులు కానీ పోలీసు యంత్రాంగం కానీ వివరించకపోవడంతో ఇట్లాంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆయన హెచ్చరించారు ఇప్పటికైనా ప్రభుత్వం సకాలంలో స్పందించి గ్రామ అభివృద్ధి కమిటీలను నిషేధించాలని గ్రామపంచాయతీలకు ప్రత్యామ్నాయంగా నడుస్తున్న పాలనను అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు పెద్ద ఎత్తున పోరాటాల్లోకి రావాల్సి వస్తుందని తెలిపారు.

## బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనపై అవగాహన ర్యాలీ




బాల్కొండ, బతుకమ్మ : బాల్కొండ మండలంలోని వెన్నెల్ బి గ్రామంలో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన, బాలల విద్య హక్కు పరిరక్షణ, బడిబయట ఉన్న పిల్లలను పాఠశాలలో చేర్పించే లక్ష్యంతో డ్రీమ్ స్వచ్ఛంద సంస్థ, అంతర్జాతీయ కార్మిక సంస్థ చైల్డ్ లేబర్ ప్లాట్‌ఫారం సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన ర్యాలీ విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించి, బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ప్రజలకు అవగాహన కల్పించారు. పిల్లలను పనుల్లోకి కాకుండా పాఠశాలల్లో చేర్పించి వారి విద్యాభ్యాసానికి ప్రతి కుటుంబం సహకరించాలని, బాలల హక్కులను పరిరక్షించేందుకు గ్రామస్థులందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్ పి హెచ్ ఎస్ స్థానిక ప్రధానోపాధ్యాయులు డి సురేందర్ మరియు ఉపాధ్యాయులు, ఏఎన్ఎం, అంగన్‌వాడీ టీచర్ పాఠశాల విద్యార్థులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు. కార్యక్రమం సందర్భంగా బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన, ప్రతి బాలుడికి విద్య హక్కు కల్పించడం, బాలల భవిష్యత్తును విద్య ద్వారానే నిర్మించవచ్చనే సందేశాలను ప్రజలకు విస్తృతంగా తెలియజేశారు. గ్రామస్థులు కూడా బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. డ్రీమ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు నవీన్ మాట్లాడుతూ, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం గ్రామస్థాయిలో నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, బడిబయట ఉన్న ప్రతి చిన్నారిని తిరిగి విద్యా ప్రవాహంలోకి తీసుకురావడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన గ్రామ ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులకు సంస్థ తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

# స్నేహ సొసైటీలో పండిత్ దీన్ దయాల్ జయంతి వేడుకలు

### ముఖ్య అతిథిలుగా హాజరైన నగర మేయర్ ఉమారాణి, నుడా చైర్మన్ కేశవేణు








నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : అంధ,మానసిక దివ్యంగా విద్యార్థులకు నేనున్నానంటూ మనోధైర్యం కల్పిస్తూ వారి భవిష్యత్తుకు దిశానిర్దేశం చేస్తున్న స్నేహ సొసైటీ దివ్యంగ పాఠశాల కార్యదర్శి సిద్దయ్య, ప్రిన్సిపాల్ జ్యోతి , సిబ్బందిని పండిత్ ధిన్ దయాళ్ పుట్టిన రోజు వేడుకల్లో నిజామాబాద్ నగర మేయర్ ఉమారాణి , నుడా చైర్మన్ కేశవేణు లు అభినందించారు. తమ వంతు బాధ్యతగా మానసిక దివ్యంగ విద్యార్థుల ఉన్నతి కోసం తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని వారు చెప్పారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మారుతి నగర్ లో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ దివ్యంగుల పాఠశాల ఆవరణలో పండిత్ దీన్ దయాల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నగర మేయర్ ఉమారాణి, నుడా చైర్మన్ కేశవేణు హాజరై పండిత్ దీన్ దయాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ముందుగా స్నేహ సొసైటీ ఏర్పాటు ఏ విధంగా జరిగింది.. ఇప్పటి వరకు ఎంత మంది దివ్యంగ విద్యార్థులకు ఎలాంటి సౌకర్యాలు కల్పిస్తున్నారు, వారి ఆరోగ్య పరిస్థితులను ప్రతి విషయాన్ని స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్ సిద్దయ్య, ప్రిన్సిపాల్ జ్యోతి క్లుప్తంగా ముఖ్య అతిథులకు,పలు ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయ సిబ్బందికి వివరించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ స్నేహ సొసైటీని 1995 లో నిజామాబాద్ జిల్లాలో ఏర్పాటు చేసి నిర్వహించడం మేము చూడడం జరుగుతుందన్నారు. అయితే నాటి నుండి నేటి వరకు ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని ఎంతోమంది దివ్యాంగ విద్యార్థుల ఉన్నతి కోసం పాటుపడడం జరగడం స్నేహ సొసైటీ వ్యవస్థాపకులు ఎస్. సిద్ధయ్య, జ్యోతి దంపతులకే దక్కిందన్నా రు. అలాగే అంధ, మానసిక, దివ్యంగ విద్యార్థుల్లో మానసిక ధైర్యం నింపుతూ నేనున్నానంటూ అక్కున్న చేర్చుకొని వారి భవిష్యత్తుకు దిశా నిర్దేశం చేస్తు బంగారు బాటాలు వేస్తూ కృషి చేయడం ఎంతో అభినందించదగ్గ విషయమన్నారు.. ఇప్పటివరకు ఎంతోమంది దివ్యాంగ విద్యార్థులు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించి పాఠశాలతో పాటు జిల్లాను గర్వించదగ్గ స్థాయిలో ఉంచారని కొనియాడారు. ముందే పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను పురస్కరించుకుని ఈ కార్యక్రమానికి రావడం పట్ల దివ్యాంగ విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలు తిలకించడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు.. దివ్యంగా విద్యార్థులు అయినప్పటికీ కూడా వారు పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ గురించి లూయీ బ్రెయిలీ ద్వారా నేర్చుకున్న వారి జీవిత చరిత్రను మరియు ఇతర విషయాలను క్లుప్తంగా వివరించడం ఎంతో గొప్ప విషయం అన్నారు. కంటిచూపు లేనప్పటికీ స్పర్శ ద్వారా చదువుతోపాటు సాంస్కృతిక నృత్యాలు, పాటలు , యోగ చేయడం ఎంతో గొప్ప విషయం అని అన్నారు.. ఇంతగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్న స్నేహ సొసైటీ నిర్వాహకులు, ఉపాధ్యాయ సిబ్బందిని ప్రతి ఒక్కరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పలు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు సైతం ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులను శాలువాలు, జ్ఞాపికాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్ సిద్దయ్య, అందుల ప్రత్యేక పాఠశాల పాఠశాలల ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వెంటనే మోటార్లు నడిపి జలాశయాలను నింపాలి

### గోదావరిలో వరద పోతుంటే.. బురద రాజకీయాలేనా
### ఎల్‌నినోను కారణంగా చూపి బాధ్యత నుంచి తప్పించుకోవద్దు
### నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు లేఖ

సిద్దిపేట్, బతుకమ్మ : గోదావరి జలాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలనే ఉద్దేశంతో కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవస్థను నిర్మించారని, ఇందులో భాగంగా 141 టీఎంసీల సామర్థ్యం గల రిజర్వాయర్లను ఏర్పాటు చేశారు. గోదావరిలో వరద వచ్చినప్పుడు ఆ నీటిని ఒడిసిపట్టి రిజర్వాయర్లను నింపితే రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు లేఖ రాశారు. ఒకవైపు వర్షాభావ పరిస్థితులు.. మరోవైపు గోదావరిలో భారీ వరద ప్రవాహం ఉన్నా, ఆ నీటిని ఎత్తిపోసి రిజర్వాయర్లను నింపడంలో మీ ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం ఆందోళన కలిగిస్తోంది. నీళ్లు అందక పంటలు ఎండిపోతుంటే మీరు మాత్రం ప్రాజెక్టుల మీద రాజకీయాలు చేస్తూ పంటలు ఎండగొడుతున్నారు. గోదావరి జలాలను లిఫ్ట్ చేయకుండా చోద్యం చూస్తున్నారు. ఒకవైపు గోదావరిలో వరద ప్రవాహం కొనసాగుతుంటే, మరోవైపు అన్నపూర్ణ రిజర్వాయర్, రంగనాయక సాగర్ రిజర్వాయర్ డెడ్ స్టోరేజీలో ఉన్నాయి. మల్లన్న సాగర్ రిజర్వాయర్‌లో ప్రస్తుతం 13 టీఎంసీలు మాత్రమే ఉండడం ఆందోళన కలిగిస్తుంది. ఇక్కడ 50 టీఎంసీల నీటిని నిల్వ చేసుకునే సామర్థ్యం అందుబాటులో ఉంది. మల్లన్న సాగర్ నిండుకుండలా మారితే హైదరాబాద్ తాగునీటి అవసరాలతో పాటు, మీరు చెబుతున్న మూసీ ప్రాజెక్టుకు కూడా ఇక్కడి నుంచి నీటిని తరలించే అవకాశం ఉంటుంది. కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్‌లోనూ 15 టీఎంసీలకు కేవలం 6 టీఎంసీలే ఉన్నాయి. ఇక్కడికి సైతం నీటిని ఎత్తిపోస్తే యాదాద్రి భువనగిరి జిల్లాలోని బస్వాపూర్, గంధమల్ల రిజర్వాయర్లకు ప్రయోజనం చేకూరుతుంది. ఎల్లంపల్లిలో నీటి ఎత్తిపోతలు ప్రారంభిస్తే మిడ్ మానేరు సహా అన్నపూర్ణ, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్, గంధమల్ల, బస్వాపూర్ రిజర్వాయర్లకు నీటిని తరలించడంతో పాటు హైదరాబాద్ తాగునీటి అవసరాలకు కూడా పూర్తి పరిష్కారం లభిస్తుంది. ఈ రిజర్వాయర్లను నింపడం వల్ల దాదాపు 5 లక్షల ఎకరాల సాగు విస్తీర్ణానికి దోహదం చేసినట్లవుతుంది. మరోవైపు మిడ్ మానేరు దిగువన ఉన్న లోయర్ మానేరు డ్యాం (ఎల్.ఎం.డి.)లో ప్రస్తుతం 11 టీఎంసీలు మాత్రమే ఉన్నాయి. ఇక్కడికి నీటిని తరలిస్తే కరీంనగర్, వరంగల్ జిల్లాల సాగు, తాగునీటి అవసరాలు తీరుతాయి. పెద్దపల్లి, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట, మెదక్, యాదాద్రి భువనగిరి, మేడ్చల్-మల్కాజ్‌గిరి, హైదరాబాద్ జిల్లాల్లోని రైతులు, ప్రజలకు ఎంతో మేలు చేసిన వారవుతారు. సిద్దిపేట జిల్లా నర్మెట్టలో మా ప్రభుత్వ హయాంలో నిర్మించిన పామాయిల్ ఫ్యాక్టరీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ నిర్వహణ కోసం రంగనాయక సాగర్ రిజర్వాయర్ నుంచి నీటిని తరలించేందుకు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. అయితే రంగనాయక సాగర్‌లో నీళ్లు లేకపోవడం వల్ల పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ నిర్వహణ ఇబ్బందిగా మారిందన్నారు. ఈ పరిస్థితితో పామ్ ఆయిల్ సాగు చేస్తున్న రైతులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా నీటి కోసం రైతులు కళ్లల్లో వత్తులు వేసుకుని ఎదురు చూస్తుంటే, మీరు మాత్రం నదుల్లో వస్తున్న నీళ్లను లిఫ్ట్ చేయకుండా కిందకు వదిలిపెడుతున్నారు. ప్రస్తుతం గోదావరి నదిలో ఎల్లంపల్లి వద్ద వరద ప్రవాహం భారీగా కొనసాగుతున్నదని, ఈ పరిస్థితిని అనుకూలంగా మార్చుకొని అన్ని మోటార్లను నడిపి నీళ్ళు లిఫ్ట్ చేసే అవకాశం ఉన్నా మీ ప్రభుత్వం


T. HARISH RAO
M.L.A.,
33-Siddipet Assembly Constituency &
Deputy Floor Leader, BRSLP

Hyderabad Office :
Flat No. 805,
MS-III Block, OLD MLA Quarters
Hyderguda, Hyderabad - 500029
Contact No. 040-23114222,
Cell :98661 99999
E-mail : harishrao1116@gmail.com

గౌరవనీయులు శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి గారికి నమస్కారం.

విషయం: ఎల్‌నినోను సాకుగా చూపకుండా గోదావరి వరద జలాలను సద్వినియోగం చేసుకునేలా తక్షణమే అన్ని మోటార్లు నడిపి రిజర్వాయర్లను నింపాలని విజ్ఞప్తి.

మంత్రి గారూ..

గోదావరి జలాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలనే ఉద్దేశంతో కేసీఆర్ గారు కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవస్థను నిర్మించారు. ఇందులో భాగంగా 141 టీఎంసీల సామర్థ్యం గల రిజర్వాయర్లను ఏర్పాటు చేశారు. గోదావరిలో వరద వచ్చినప్పుడు ఆ నీటిని ఒడిసిపట్టి రిజర్వాయర్లను నింపితే రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుంది. ఒకవైపు వర్షాభావ పరిస్థితులు.. మరోవైపు గోదావరిలో భారీ వరద ప్రవాహం ఉన్నా, ఆ నీటిని ఎత్తిపోసి రిజర్వాయర్లను నింపడంలో మీ ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం ఆందోళన కలిగిస్తోంది. నీళ్లు అందక పంటలు ఎండిపోతుంటే మీరు మాత్రం ప్రాజెక్టుల మీద రాజకీయాలు చేస్తూ పంటలు ఎండగొడుతున్నారు. గోదావరి జలాలను లిఫ్ట్ చేయకుండా చోద్యం చూస్తున్నారు.

ఒకవైపు గోదావరిలో వరద ప్రవాహం కొనసాగుతుంటే, మరోవైపు అన్నపూర్ణ రిజర్వాయర్, రంగనాయక సాగర్ రిజర్వాయర్ డెడ్ స్టోరేజీలో ఉన్నాయి. మల్లన్న సాగర్ రిజర్వాయర్‌లో ప్రస్తుతం 13 టీఎంసీలు మాత్రమే ఉండడం ఆందోళన కలిగిస్తుంది. ఇక్కడ 50 టీఎంసీల నీటిని

పట్టించుకోవడం లేదన్నారు. ఉద్దేశపూర్వకంగా మీరు చేస్తున్న నిర్లక్ష్యం రైతుల పాలిట శాపంగా మారుతున్నది. జలకళతో కనిపించాల్సిన రిజర్వాయర్లు ఎండిపోయి కనిపిస్తున్నాయంటే దానికి కారణం నీటి నిర్వహణలో మీ ప్రభుత్వ వైఫల్యమన్నారు. ఇప్పటికైనా కళ్లు తెరవండి అని, చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే ఏం లాభం లేదని, మంత్రిగారు. ఎల్‌నినోను సాకుగా చూపకుండా, అందివచ్చిన గోదావరి వరద జలాలను సద్వినియోగం చేసుకునేలా ఆన్-ఆఫ్ పద్ధతిలో కాకుండా 24 గంటల పాటు అన్ని మోటార్లు నడిపి జలాశయాలను నింపాలని డిమాండ్ చేస్తున్నాం. రాజకీయాలను పక్కన పెట్టి రైతు ప్రయోజనాల కోసం ఆలోచించాలని, ప్రకృతిపై నెపం నెట్టి రైతులకు సాగు నీళ్లు ఇచ్చే బాధ్యత నుంచి తప్పించుకోవద్దని విజ్ఞప్తి చేస్తున్నాం.

## గణేష్ శోభాయాత్ర బందోబస్తులో ఎన్‌సీసీ క్యాడెట్ల సేవలు

నిజామాబాద్ క్రైం, బతుకమ్మ : నిజామాబాద్ నగరంలో శుక్రవారం నిర్వహించిన గణేష్ నిమజ్జన శోభాయాత్రలో ఎన్.సి.సి.12 తెలంగాణ బెటాలియన్ కమాండర్ కల్నల్ ప్రియాజిత్ సూర్ ఆదేశాల మేరకు పోలీస్ శాఖకు సహకరిస్తూ, నిజామాబాదులోనిగిరిరాజ్ ప్రభుత్వ కళాశాల, సి.ఎస్.ఐ. కళాశాల, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలకు చెందిన ఎన్‌సీసీ క్యాడెట్లు, ఎన్‌సీసీ అధికారులు లెఫ్టినెంట్ డా. ఎం. రామస్వామి, కెప్టెన్ రాజేశ్వర్, నరేష్ బందోబస్తు విధుల్లో పాల్గొన్నారు. ఎన్‌సీసీ క్యాడెట్లు క్రమశిక్షణ, అంకితభావం, బాధ్యతాయుతమైన సేవా భావంతో బందోబస్తు విధుల్లో పాల్గొన్నారు. శోభాయాత్ర ప్రశాంతంగా, సురక్షితంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిర్వహించేందుకు పోలీస్ శాఖకు ఎన్‌సీసీ క్యాడెట్లు తమ సహకారాన్ని అందించారు. ఎన్‌సీసీ క్యాడెట్ల సేవలను పోలీస్ అధికారులు, సిపి. సాయి చైతన్య, ఏసిపి ప్రకాష్, తదితరులు అభినందించారు.



# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



కమ్మర్‌పల్లి,బతుకమ్మ :కమ్మర్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోనగిరి భాస్కర్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 61 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.16,31,500 విలువైన చెక్కులు మంజూరయ్యాయి. మంజూరైన చెక్కులను ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ శాఖ అధ్యక్షులకు అందజేశారు. ఈ సందర్భంగా బోనగిరి భాస్కర్ మాట్లాడుతూ పేద,మధ్యతరగతి కుటుంబాలకు చెందిన ప్రజలు అనారోగ్యంతో ఆసుపత్రుల్లో చికిత్స పొందిన అనంతరం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో సీఎంఆర్ఎఫ్ ఆర్థిక సహాయం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.ప్రజా నిలయం ద్వారా బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ సునీల్ రెడ్డి సహకారంతో సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా,ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి చెక్కులు మంజూరైనట్లు తెలిపారు.లబ్ధిదారుల తరఫున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, సునీల్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలేపు నర్సయ్య, జిల్లా కార్యదర్శి మురళి,జైడి శ్రీనివాస్,సంజీవ్,హాసకొత్తూరు సర్పంచ్ నలిమేలా గంగారెడ్డి,నాగపూర్ సర్పంచ్ అశోక్,ఉప సర్పంచ్ మనోహర్,మండల నాయకులు తక్కురి శేఖర్ బుచ్చి మల్లయ్య రాజేంద్ర ప్రసాద్,వివిధ గ్రామాల అధ్యక్షులు సాల్లూరి గణేష్, మరుపాక నరేష్, రవీందర్,భూమేష్,నరేష్, బాలయ్య,నాగరాజు పాల్గొన్నారు.

# ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నూతన గ్రంథాలయం

### టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకునేలా నూతన గ్రంథాలయాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. నిజామాద్ నగరంలో నిర్మించనున్న నూతన గ్రంథాలయ భవనానికి టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ శుక్రవారం భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ మేయర్ ఉమారాణి, డీసీసీ అధ్యక్షులు నగేష్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ రాజారెడ్డి, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు, యువతకు ఉపయోగపడే విధంగా గ్రంథాలయంలో ఆధునిక సౌకర్యాలు, నాణ్యమైన పుస్తకాలు, డిజిటల్ వనరులు అందుబాటులోకి తీసుకురావాలని పేర్కొన్నారు. పుస్తక పఠనం ప్రతి ఒక్కరి జీవితంలో ఎంతో అవసరమని ఆయన అన్నారు. పుస్తకాలు జ్ఞానాన్ని పెంపొందించడంతో పాటు ఆలోచనా విధానాన్ని, వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుతాయని తెలిపారు. ప్రస్తుత కాలంలో సాంకేతిక పరిజ్ఞానం విస్తృతంగా అందుబాటులోకి రావడంతో ప్రపంచం అరచేతిలోకి వచ్చిందని, వీరబ్రహ్మేంద్ర స్వామి చెప్పిన విషయాలు నేటి పరిస్థితుల్లో మరింత ప్రాసంగికంగా కనిపిస్తున్నాయని అన్నారు. సోషల్ మీడియా ప్రభావం యువతపై పెరుగుతున్న నేపథ్యంలో దాని వినియోగంలో విచక్షణ అవసరమని మహేష్ కుమార్ గౌడ్ సూచించారు. సోషల్ మీడియాను కేవలం వినోదానికి పరిమితం చేయకుండా విద్య, విజ్ఞానం, నైపుణ్యాభివృద్ధికి ఉపయోగించుకోవాలని యువతకు సూచించారు.యువతకు గ్రంథాలయాల ప్రాధాన్యతపై విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా కళాశాల విద్యార్థులు గ్రంథాలయ సభ్యత్వం తీసుకుని పుస్తక పఠనాన్ని అలవాటుగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు పోటీ పరీక్షలు, ఉన్నత విద్య, ఉద్యోగావకాశాలకు సంబంధించిన సమాచారాన్ని గ్రంథాలయాల ద్వారా పొందేలా ప్రోత్సహించాలని అన్నారు.నూతన గ్రంథాలయం నిజామాబాద్ పట్టణంలోని విద్యార్థులు, యువతతో పాటు ప్రజలందరికీ విజ్ఞాన కేంద్రంగా నిలిచేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రంథాలయ నిర్వాహకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఇంచార్జ్ ముత్యాల సునీల్ రెడ్డి సహకారంతో సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ఏర్గట్ల,బతుకమ్మ, ఏర్గట్ల మండల కేంద్రములో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను18 మంది ఏర్గట్ల గ్రామానికి చెందిన లబ్ధిదారులకు4,68,000/ వేల రూపాయల చెక్కులను పంపిణీ చేయడం జరిగింది.అలాగే తోర్తి, బట్టపూర్,తడపాకల్, గ్రామానికి చెందిన లబ్దిదారులకు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది.ఇట్టి సందర్భంలో ఏర్గట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివన్నోళ్ల శివకుమార్,ఏర్గట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేండ్ల రాజారెడ్డి, మాట్లాడుతూ ఏర్గట్ల గ్రామంలో ఆరోగ్య సమస్యలపై వైద్య నిమిత్తం హాస్పిటల్ లో ఖర్చులు పెట్టి చికిత్స చేయించుకున్న లబ్ధిదారులు వారి యొక్క హాస్పిటల్ ఖర్చుల బిల్లులు ఏర్గట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుల కార్యకర్తల దృష్టికి తీసుక వచ్చిన వెంటనే బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లడంతో ఒక్క రూపాయి ఖర్చు లేకుండ గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో మాదిరిగా సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులను ఎక్కడికి తింపకుండా పెద్ద మొత్తంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి డబ్బులు మంజూరు చేపించడం జరిగింది.ఇట్టి సందర్భంలో గ్రామ లబ్ధిదారుల తరపున బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. మరియు ఏర్గట్ల గ్రామానికి చెందిన దాసరి లక్ష్మి, అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని ముత్యాల సుడిల్ రెడ్డి దృష్టికి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తీసుక వెళ్లడంతో ఉచితంగా వైద్యం అందించడానికి 2 లక్షల 50 వేల ఎల్,ఓ,సి, ఇప్పించడం జరిగిందని ఏర్గట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివన్నోల్ల శివకుమార్ తెలిపారు. అలాగే ఏర్గట్ల మండలం లోని గ్రామాల్లో,ఏర్గట్ల గ్రామం లో, ఎవరైనా అనారోగ్య పాలై వైద్యం నిమిత్తం హాస్పిటల్ లో మీ యొక్క రూపాయలు ఖర్చు అయితే మీరు మీ హాస్పిటల్ బిల్లులు తెచ్చి మీ గ్రామ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులకు లేదా కార్యకర్తలకు ఇస్తే బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ రెడ్డి సహకారంతో మంజూరు ఇప్పించడం జరుగుతుందని అన్నారు.ఇట్టి కార్యక్రమములో ఉప సర్పంచ్ సున్నపు లక్ష్మి శ్రీనివాస్,గడ్డం జీవన్ రెడ్డి, బద్దం లింగారెడ్డి, పన్నాల నర్సారెడ్డి, ముస్కు మోహన్ రెడ్డి,దండ బోయిన మేకల సాయన్న,ఏలేటి మోహన్ రెడ్డి,రాజారపు సహదేవ్,సజ్జనపు రవి,సుదన వేణి శ్రీనివాస్ గౌడ్,ఏర్గట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,లబ్ధిదారులు పాల్గొన్నారు.



## బట్టపూర్ గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో

# ఉచిత ఆరోగ్య శిబిరం

ఏర్గట్ల,బతుకమ్మ: మండలం బట్టపూర్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో జి పి కార్యాలయం వద్ద మండల మెడికల్ అధికారిని డాక్టర్ రక్షిత,సర్పంచ్ భూసనవేణి ప్రవీణ్ యాదవ్,ఉప సర్పంచ్ మూడ్ దయానంద్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు.ఇట్టి ఆరోగ్య శిబిరానికి సుమారు 60 మందికి రక్త పరీక్షలు డెంగ్యూ మలేరియా పరీక్షలు చేయడం జరిగింది. ఇందులో అందరికీ మామూలు జ్వరాలు ఉన్నవి అని డాక్టర్ రక్షిత తెలిపారు.వీరందరికీ జ్వరము దగ్గు జలుబు ఉన్నవారికి అందరికీ ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది. మిగతా పరీక్షల కోసం మండల కేంద్రం ఏర్గట్ల లోని ప్రభుత్వ దవాఖానకు రావాలని డాక్టర్ రక్షిత సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ వెంకటరమణ,పి హెచ్ ఎన్ ఇందిరా,హెల్త్ అసిస్టెంట్ సిహెచ్ పందరి,జి మోహన్ ఎమ్మెల్ హెచ్ పి,శివ శరణ్య, ఏఎన్ఎంలు రాజహంస, మహేశ్వరి,అశ వర్కర్ శ్రీదేవి,పంచాయతీ కార్యదర్శి,వనిత,కారోబార్ శంకర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో గణేష్ నిమజ్జనం..



కమ్మర్‌పల్లి,బతుకమ్మ, :నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లి మండలం బషీరాబాద్ గ్రామంలో ముత్యాల పోచమ్మ గణేశ్ మండపం ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జనోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఎలాంటి డీజేలు లేకుండా సాంప్రదాయబద్ధంగా కోలాటాలు ఆడుతూ,భక్తి గీతాలు వినిపిస్తూ,మహిళలు మంగళ హారతులు పట్టి గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలికారు.యువత, మహిళలు, చిన్నారులు ఉత్సాహంగా శోభాయాత్రలో పాల్గొన్నారు.భక్తుల నినాదాలతో బషీరాబాద్ గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. గణనాథుడిని నిమజ్జనం చేసి సుఖసంతోషాలతో గ్రామ ప్రజలను ఆశీర్వదించాలని భక్తులు కోరుకున్నారు. కార్యక్రమంలో ముత్యాల పోచమ్మ సంఘం అధ్యక్షులు ఆకుల అంజన్న, సభ్యులు తిరుపతి, బట్టు నరేందర్.గంగారేడ్డి,బైకని ముకేష్,పోలీస్ సాగర్,నెల్ల రమేష్,గణేశ్ మండలి సంఘ సభ్యులందరూ పాల్గొన్నారు.



## మాచాపూర్ విద్యార్థినికి రూ.లక్ష ప్రోత్సాహకం

పదో తరగతి ప్రతిభకు

శ్రీరామ్ లైఫ్ 'చదువుకో తెలంగాణ' పురస్కారం




ఎల్లారెడ్డి, బతుకమ్మ : పదో తరగతిలో ప్రతిభ కనబరిచిన మాచాపూర్ జడ్పీహెచ్ఎస్ విద్యార్థినికి అరుదైన గౌరవం దక్కింది. ఎల్లారెడ్డి మండలం మల్లయ్యపల్లి గ్రామానికి చెందిన బోనగిరి అంజయ్య కుమార్తె బోనగిరి నందిని ఎల్లారెడ్డి నియోజకవర్గ టాపర్‌గా నిలిచి రూ.లక్ష ఉపకార వేతనం అందుకున్నారు. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'చదువుకో తెలంగాణ' కార్యక్రమంలో భాగంగా గురువారం హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీలో నిర్వహించిన కార్యక్రమంలో గవర్నర్ శివప్రతాప్ శుక్లా, సంస్థ ప్రతినిధుల చేతుల మీదుగా నందిని ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి 2025--26 విద్యా సంవత్సరంలో పదో తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఈ ఉపకార వేతనాలు అందిస్తున్నట్లు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ మేనేజింగ్ డైరెక్టర్ కాస్పరస్ జాకోబస్ హెండ్రిక్ క్రోమ్‌హౌట్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 632 మంది విద్యార్థులను ఎంపిక చేయగా, తొలి విడతలో 134 మందికి ఉపకార వేతనాలు అందించినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర టాపర్‌కు రూ.5 లక్షలు, రెండో స్థానానికి రూ.3 లక్షలు, జిల్లా టాపర్లకు రూ.2 లక్షలు, నియోజకవర్గ టాపర్లకు రూ.లక్ష చొప్పున ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి పదో తరగతిలో టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు మొత్తంగా రూ.2.2 కోట్ల ప్రోత్సాహకాలు అందించనున్నట్లు వెల్లడించారు. ఎల్లారెడ్డి నియోజకవర్గ టాపర్‌గా నిలిచి రూ.లక్ష పురస్కారం అందుకున్న నందినిని గ్రామస్థులు, ఉపాధ్యాయులు అభినందించారు.